కొండపాక సర్పంచ్ చిట్టి మాధురిదేవేందర్‌రెడ్డిలను సన్మానిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## సర్పంచుల సేవలు మరువలేనివి

**ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

కొండపాక, జనవరి 30 : సర్పంచుల సేవలు మరువలేనివని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల సర్పంచ్‌లకు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ర్యాగల్ల సుగుణాదుర్గయ్య, ఎన్ఆర్‌జీఎస్ స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ రవీందర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**మృతుడి కుటుంబానికి పరామర్శ..**

జగదేవ్‌పూర్, జనవరి 30: మండలంలోని అంతాయగూడెం గ్రామానికి చెందిన సర్పంచ్ సత్యం తమ్ముడు యాదగిరి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సర్పంచ్ సత్యంతోపాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నరేశ్ తదితరులు ఉన్నారు.

## అవినీతికి పాల్పడితే చట్టపరమైన చర్యలు

ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలో పాల్గొన్న అడిషనల్ పీడీ కౌసల్యాదేవి

దుబ్బాక, జనవరి30: ఉపాధిహామీలో అవినీతికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అడిషనల్ పీడీ కౌసల్యదేవి సూచించారు. మంగళవారం దుబ్బాక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉపాధిహామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు.మండలంలోని ఆయా గ్రామాల్లో (2022లో) జరిగిన ఉపాధి పనులపై సిబ్బంది వివరాలు వెల్లడించారు. రామక్కపేటలో ఫీల్డ్ అసిస్టెంట్ నాలుగు జాబ్‌కార్డులు తీసుకోవడంపై పీడీ విచారణకు ఆదేశించారు. ఎంపీపీ పుష్పలతాకిషన్‌రెడ్డి, ఏపీడీ బాలరాజు, ఎంపీడీవో భాస్కరాశర్మ, కార్యదర్శులు, సర్పంచులు , ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్

హుస్నాబాద్, జనవరి 30 : ఎరువులు, ఫర్టిలైజర్ల డీలర్లు, దుకాణాల యజమానులు ఎరువుల విక్రయాల్లో ప్రభుత్వం విధించిన నిబంధనలు పాటించాలని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ సూచించారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని రైతు వేదికలో ఎరువుల డీలర్లు, వ్యవసాయశాఖ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి రైతు ఆధార్ కార్డు ద్వా రానే ఎరువుల విక్రయాలు జరిగేలా చూ డాలన్నారు. కనీసం 10టన్నుల యూరియా ఎల్లప్పుడూ నిల్వ ఉండేలా చూసుకోవాలన్నారు. ఎరువులు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు బిల్లు ఇవ్వాలని సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఏడీఏ మహేశ్, హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల ఏవో నాగరాజు, కోహెడ, బెజ్జంకి మండలాల ఏవోలు భోగేశ్, సంతోష్, నాలుగు మండలాల ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## పోలీస్ కన్వెన్షన్ సెంటర్‌ను సందర్శించిన సీపీ

పోలీస్ కన్వెన్షన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న సీపీ అనురాధ

సిద్దిపేట అర్బన్, జనవరి 30 : సిద్దిపేట పట్టణ శివారులోని పోలీస్ కన్వెన్షన్‌సెంటర్‌ను సీపీ బి.అనురాధ మంగళవారం సందర్శించారు. మెయిన్ హాల్, డైనింగ్ హాల్, ఓల్డ్ సీపీ ఆఫీస్, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..ఏ జిల్లాలో లేని విధంగా జిల్లా కేంద్రంలో పోలీస్ కన్వెన్షన్ సెంటర్‌ను అద్భుతంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మించడం జరిగిందని కొనియాడారు.

**సీఏఆర్ హెడ్ క్వార్టర్‌ను సందర్శించిన సీపీ**

సిద్దిపేట పట్టణ శివారులోని సీఏఆర్ హెడ్ క్వార్టర్‌ను సీపీ బి.అనురాధ సందర్శించారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి.. అనంతరం ఆయుధాల గది, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ల కార్యాలయాలు, డాగ్ కెనాల్ గదులు, బీడీ టీమ్ గది తదితర వాటిని పరిశీలించారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచందర్‌రావు, సుభాష్ చంద్రబోస్, అధికారులు పాల్గొన్నారు.

**సేఫ్టీ మెజర్స్ తప్పకుండా పాటించాలి..**

ప్రమాదాలు జరుగకుండా పెట్రోల్ బంకుల్లో సేఫ్టీ మెజర్స్ తప్పకుండా పాటించాలని సీపీ బి.అనురాధ సూచించారు. పోలీస్ కమిషనరేట్‌లో పెట్రోల్ పంపు యజమానులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ మేరకు పెట్రోల్ పంపులు నడుస్తున్న తీరు, సేఫ్టీ మెజర్స్ గురించి ఆమె యజమానులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి వారికి వివరించారు.

**సీపీని కలిసిన సీఐ..**

చేర్యాల, జనవరి 30 : చేర్యాల సీఐగా విధుల్లో చేరిన ఎల్.శ్రీను మంగళవారం సీపీ డాక్టర్. అనురాధను కమిషనరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీకి సీఐ పూలమొక్క అందజేశారు.అనంతరం విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని సీపీ సీఐకి సూచనలు చేశారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి**

గజ్వేల్, జనవరి 30 : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరం జరగగానే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సీపీ అనురాధ తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గజ్వేల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఒక బాధితుడికి సైబర్ నేరగాడు టెలిగ్రామ్‌లో మెసేజ్ పంపించాడు. టెలిగ్రామ్ యాప్‌లో పెట్టుబడి పెడితే ఎక్కువ మొత్తంలో లాభాలు వస్తాయని చెప్పగానే అది నమ్మిన సదురు బాధితుడు సైబర్ నేరగాడు పంపించిన లింక్ ఓపెన్ చేసి అందులో జాయిన్ అయ్యాడు. 20 రోజుల నుంచి సైబర్ నేరగాడు చెప్పిన విధంగా మొదట రూ.1000 పెట్టుబడి పెట్టాడు. దానికి రూ.2000 లాభం వచ్చింది. అదే ఆశతో రూ.5000 పెడితే రూ.10,000 లాభం వచ్చింది. రూ.30 వేలు పెట్టుబడి పెట్టగా రూ.60 వేలు వచ్చాయి. సదరు బాధితుడు రూ.6,11,108 పంపాడు. తదుపరి డబ్బులు రాకపోయే సరికి టెలిగ్రామ్ యాప్‌ను ఓపెన్ చేసి చూడడానికి ప్రయత్నించగా బ్లాక్ చేసి ఉంది. అనుమానం వచ్చిన బాధితుడు వెంటనే జాతీయ సైబర్ సెల్ 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పిస్తున్న రవాణాశాఖ అధికారి లక్ష్మణ్

సిద్దిపేట టౌన్, జనవరి 30 : రోడ్డు భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ సూచించారు. భారీ వాహన డ్రైవర్లు, శిక్షణదారులకు మంగళవారం రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఎంవీఐ జనార్దన్‌రెడ్డి, భారీ మోటారు డ్రైవింగ్ స్కూల్ యజమాని రామ్‌కుమార్‌గౌడ్, సిద్దిపేట మారుతి మోటారు డ్రైవింగ్ స్కూల్ సిబ్బంది, రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవులు ఎవరికీ శాశ్వతం కాదు

**జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ**

చిన్నకోడూరులో సర్పంచులను సన్మానిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ, ఎంపీపీ మాణిక్యరెడ్డి

చిన్నకోడూరు, జనవరి 30: పదవులు ఎవరికీ శాశ్వతం కాదని, మనం చేసిన అభివృద్ధి పనులే శాశ్వతంగా నిలిచిపోతాయని జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ అన్నారు. చిన్నకోడూరులోని రైతు వేదికలో మంగళవారం సర్పంచుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సహకారంతో గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యమయ్యారని తెలిపారు. అనంతరం ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ రోజాశర్మ సర్పంచులకు శాలువాలతో సన్మానం చేశారు. కార్యక్రమంలో అల్లీపూర్ పీఏసీఎస్ చైర్మన్ కనకరాజు, వైస్ ఎంపీపీ పాపయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో సోమిరెడ్డి, పీఆర్ఏఈ బ్రహ్మం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**విద్యార్థులు లక్ష్యంతో చదవండి..**

విద్యార్థులు లక్ష్యంతో చదవండి.. అమ్మానాన్న ఆశయాలు నెరవేర్చాలని జడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజాశర్మ అన్నారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు సొంత ఖర్చులతో చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్ మోడల్ స్కూల్, అల్లీపూర్ కస్తూర్బా పాఠశాల, చిన్నకోడూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఎంపీపీ కూర మాణిక్యరెడ్డితో కలిసి ఆమె మంగళవారం డిజిటల్ కంటెంట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ సిద్దిపేట నియోజక వర్గంలో సుమారు 2500 మంది టెన్త్ విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ మాణిక్యరెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు కృషితో గత ఏడాది 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు.కార్యక్రమంలో గంగాపూర్, అల్లీపూర్ పీఏసీఎస్ చైర్మన్లు కనకరాజు, సదానందంగౌడ్, వైస్ ఎంపీపీ పాపయ్య, సర్పంచ్ సుబాష్, ఏఎంసీ వైస్ చైర్మన్ కుంటయ్య, ఎంఈవో దేశిరెడ్డి, ప్రిన్సిపాల్ పద్మలత, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గుండెల్లి వేణు, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు రాజు, సాయి, శ్రవణ్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కార్యకర్తలకు ఇబ్బంది కలిగిస్తే సహించం

బెజ్జంకి, జనవరి 30 : బీఆర్ఎస్ కార్యకర్తలకు కాంగ్రెస్ నాయకులు ఇబ్బంది కలిగిస్తే సహించేదిలేదని ఆపార్టీ మండలాధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి, నాయకుడు లింగాల లక్ష్మణ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో నాయకులు కచ్చు రాజయ్య, బండారి రాములు, వంగల నరేశ్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, రమేశ్, పరశురాములు, లక్ష్మణ్, కిరణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అవగాహన కార్యక్రమాలు

సిద్దిపేట, జనవరి 30 : కుష్టువ్యాధి నిర్మూలన కోసం ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎన్ఎల్ఈపీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. డీఎంహెచ్‌వో కాశీనాథ్ ఆదేశాల మేరకు సిద్దిపేట నర్సింగ్ కాలేజీలో మంగళవారం అవగాహన కల్పించారు. పక్షంరోజులపాటు అన్ని గ్రామపంచాయతీల వద్ద అవగాహన కల్పిస్తామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కేటీ షిబా, డీపీఎంలు కృపలాదేవి, లక్ష్మణాచారి, హెచ్ఈవో ప్రేమ్‌చందర్ పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్‌లో..**

జగదేవ్‌పూర్, జనవరి 30 : కుష్టువ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీపీ బాలేశంగౌడ్ అన్నారు. గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో కుష్టువ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు ర్యాలీ నిర్వహించి మానవ హారం చేపట్టారు. కార్యక్రమంలో కుష్టు గజ్వేల్ డివిజన్ అధికారి జయమ్మ, నాయకులు శ్రీనివాసరావు, హెల్త్ అసిస్టెంట్ జితేందర్‌రెడ్డి, శశిధర్, రజనీకుమార్ పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి కమిషనర్‌గా విద్యాధర్

దుబ్బాక,జనవరి 30: దుబ్బాక మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్‌గా మంగళవారం గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ విద్యాధర్ బాధ్యతలు స్వీకరించారు. దుబ్బాక మున్సిపల్ కమిషనర్ గణేశ్‌రెడ్డి అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. గజ్వేల్ మున్సిపల్ కమిషనర్ విద్యాధర్ అదనపు బాధ్యతలు స్వీకరించారు.

## ఉమ్మడి జిల్లా జట్ల ఎంపిక

మిరుదొడ్డి, జనవరి 30 : ఉమ్మడి మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అండర్ 19 జూనియర్ బాల బాలికల జట్లను ఎంపిక చేయడం జరిగిందని ఉమ్మడి మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్, మిరుదొడ్డి మాజీ ఎంపీటీసీ గొట్టం భైరయ్య, ఉమ్మడి బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పీవీ రమణ మంగళవారం తెలిపారు. జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి 9 నుంచి 11వ తేదీ వరకు జరిగే 68వ రాష్ట్ర స్థాయి (అండర్-19) జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్‌లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో సెలక్షన్ కమిటీ సభ్యులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్**

నారాయణరావుపేట : వరి పొలాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

నారాయణరావుపేట,జనవరి 30: వరిలో కాండం తొలిచే పురుగు నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ ,తోర్నాల ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఇబ్రహీంపూర్‌లో పొలాన్ని క్షేత్రస్థాయిలో వారు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తప్పకుండా రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు విజయ్, రమాదేవి, సరిత, ఏడీఏ పద్మ,ఏవో రమణి, ఏఈవో నాగార్జున, రైతులు పాల్గొన్నారు.

**యాజయాన్య పద్ధతులు పాటించాలి..**

చిన్నకోడూరు, జనవరి 30: రైతులు యాజయాన్య పద్ధతులు పాటించి తమ పంటలను కాపాడుకోవాలని మండల వ్యవసాయాధికారి జయంత్‌కుమార్ కోరారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆదేశాల మేరకు చిన్నకోడూరు, మాచాపూర్ క్లస్టర్ గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు పొలాలను పరిశీలించారు. కాండం తొలిచే పురుగు నివారణపై రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ దాసరి శ్వేత, సర్పంచులు, ఏఈవో శివ, జమీల్, రైతులు పాల్గొన్నారు.

**వరి పొలాల పరిశీలన..**

సిద్దిపేట రూరల్, జనవరి 30 : వరి పొలాలను వ్యవసాయ పరిశోధన స్థానం తోర్నాల శాస్త్రవేత్త పల్లవి, వ్యవసాయాధికారి పరశురాం రెడ్డి పరిశీలించారు. పుల్లూరు, లింగారెడ్డిపల్లి, మందపల్లి గ్రామాల్లోని వరి పొలాలను సందర్శించారు. మొగిలి పురుగు ఉధృతి అధికంగా ఉందని గుర్తించి రైతులకు పలు సూచనలు చేశారు. వారి వెంట వ్యవసాయ విస్తరణ అధికారులు స్పందన, శ్రీకాంత్, భాస్కర్, రైతులు రాజేందర్, రాజు, మురళి, శ్రీనివాస్‌రెడ్డి, దుర్గారెడ్డి, రవి, వెంకట్, అంజిరెడ్డి, గంగాధర్, జైపాల్‌రెడ్డి, దుర్గారెడ్డి ఉన్నారు.

## 'సేవాలాల్' జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

హుస్నాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతున్న తిరుపతినాయక్

హుస్నాబాద్, జనవరి 30: గిరిజనుల ఆరాధ్యదైవమైన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి రోజును సెలవుదినంగా ప్రకటించాలని బీఆర్ఎస్ ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకుడు గుగులోతు తిరుపతినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 15వ తేదీన సేవాలాల్ మహరాజ్ జయంతి అధికారికంగా నిర్వహించాలన్నారు. 2018 నుంచి అప్పటి సీఎం కేసీఆర్ ప్రతి జిల్లాకు రూ.కోటి రూపాయలు కేటాయించి సేవాలాల్ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారన్నారు. హుస్నాబాద్‌లో రెండు కోట్లతో గిరిజన భవన్ నిర్మాణం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిందని, మిగిలిన పనులు పూర్తి చేయించాలని ప్రభుత్వాన్ని కోరారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ ఎస్టీ సెల్ నాయకులు రాజునాయక్, భూక్యా కృష్ణనాయక్, మాలోతు సత్యంనాయక్, భూక్యా వీరన్ననాయక్, భూక్యా తిరుపతినాయక్, అజ్మీరా తిరుపతినాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

## రెబీస్ వ్యాధి లేకుండా చేద్దాం

గజ్వేల్ అర్బన్, జనవరి 30: మరో ఏడేండ్లలో రెబీస్‌వ్యాధి లేకుండా చేద్దామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి, పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణంలోని కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలలో మంగళవారం 'రెబీస్ ఎలిమినేషన్ 2020-30'లో భాగంగా విద్యార్థులకు రెబీస్ వ్యాధి నివారణ గురించి పశువైద్యాధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు కుక్కలతో జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ కుక్క కరిస్తే ముందుగా గాయాన్ని శుభ్రం చేసి వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శీర్ల శ్యామలామల్లేశం, గోపాల్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ ఏడీ రమేశ్‌బాబు, ఆయా మండలాల వెటర్నరీ సహాయకులు, పాఠశాల ప్రత్యేకాధికారి అనురాధ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాక్టికల్స్ పకడ్బందీగా నిర్వహించాలి

సిద్దిపేట, జనవరి 30: ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఆర్ సూర్యప్రకాశ్ సూచించారు. మంగళవారం సిద్దిపేట జిల్లా ప్రాక్టికల్ పరీక్షల సన్నాహక సమావేశం పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్న కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. పరీక్షలు రాసే విద్యార్థులు సకాలంలో కేంద్రాలకు చేరుకునేలా ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. డీఈసీ మెంబర్లు, బాలుర కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి, జీజేఎల్ఎ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డీఐఈవో సూర్యప్రకాశ్

సిద్దిపేట రూరల్ : రావురూకులలో డిజిటల్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న నాయకులు

## డిజిటల్ కంటెంట్ పుస్తకాలు పంపిణీ

సిద్దిపేట రూరల్, జనవరి 30: సిద్దిపేట నియోజకవర్గంలో టెన్త్ విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించేందుకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. మంగళవారం తోర్నాల, బుస్సాపూర్, రావురూకుల గ్రామాల్లోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు బీఆర్ఎస్వీ రూరల్ మండల అధ్యక్షుడు బండి శ్రీకాంత్, వైస్ ఎంపీపీ యాదగిరి డిజిటల్ కంటెంట్ పుస్తకాలు పంపిణీ చేశారు.

**నంగునూరులో..**

నంగునూరు, జనవరి 30 : మండంల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ మంత్రి హరీశ్‌రావు సొంత ఖర్చుతో విద్యార్థులకు పంపిన డిజిటల్ కంటెంట్ పుస్తకాలను ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు.

**నారాయణరావుపేటలో..**

నారాయణరావుపేట, జనవరి 30 : టెన్త్ విద్యార్థులకు మంచి భవిష్యత్ కల్పించాలనే లక్ష్యంతో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిజిటల్ కంటెంట్ పుస్తకాలు పంపిణీ చేయిస్తున్నారని ఎంపీపీ బాలమల్లు యాదవ్ అన్నారు. మండలంలోని గుర్రాలగొంది, జక్కాపూర్ జడ్పీ పాఠశాలల్లో విద్యార్థులకు కంటెంట్ పుస్తకాలు పంపిణీ చేశారు.

## గాంధీజీకి ఘన నివాళి

సిద్దిపేట అర్బన్ : కమిషనరేట్‌లో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీ అనురాధ

గజ్వేల్ అర్బన్ : గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

హుస్నాబాద్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

## రేపు మండల సభ

చేర్యాల, జనవరి 30 : చేర్యాల మండల సర్వసభ్య సమావేశం ఫిబ్రవరి 1వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మహబూబ్ అలీ మంగళవారం ఒక ప్రకటకలో తెలిపారు. ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్ అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## విద్యార్థులకు చేయూత

గజ్వేల్, జనవరి 30: కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో తల్లి మృతిచెందగా గతేడాది అనారోగ్యంతో తండ్రి మృతి చెందడంతో వారి పిల్లలకు మండలంలోని కొల్గూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు చేయూతనందించారు. తల్లిదండ్రులను కోల్పోయి అదే పాఠశాలలో చదువుతున్న నీరుడి కావ్య, నీరుడి శ్రీవాణి పేరు మీద పాఠశాల ఉపాధ్యాయ బృందం రూ.20వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లను వాళ్ల అమ్మమ్మకు అందజేశారు.

## ప్రావీణ్యం సాధించాలి

మిరుదొడ్డి, జనవరి 30 : విద్యార్థులు ఇంగ్లిష్‌లో ప్రావీణ్యం సాధించాలని ఎంఈవో జోగు ప్రభుదాస్ అన్నారు. మిరుదొడ్డి జడ్పీ పాఠశాలలో మంగళవారం ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులకు స్పెల్ విజార్డు అనే కార్యక్రమంలో భాగంగా ఇంగ్లిష్‌లో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమ్మయ్యకు సన్మానం

కొమురవెల్లి, జనవరి 30 : పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యను తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు పిన్నింటి రత్నం సన్మానించారు. మంగళవారం జనగామ జిల్లా దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లిలో సమ్మయ్యను కలిసిన రత్నం పూలమాల వేసి శాలువాకప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో చేర్యాల ప్రాంత కవులు, కళాకారులు పాల్గొన్నారు.

## సీసీఐ కొనుగోలు కొనసాగింపు

గజ్వేల్, జనవరి 30: సీసీఐ ఆధ్వర్యంలో చేపడుతున్న పత్తి కొనుగోలు ఫిబ్రవరిలో కూడా చేపడుతామని జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31 వరకే కొనుగోలు చేపడుతామని సీసీఐ అధికారులు తెలుపగా రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ వరంగల్ సీసీఐ జనరల్ మేనేజర్ అర్జున్‌దవేతో ఫోన్‌లో మాట్లాడారు. రైతులు పండించిన పత్తిని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని కోరడంతో అందుకు సీసీఐ జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించారన్నారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభం

బెజ్జంకి, జనవరి 30: మండలంలోని తోటపల్లి ఉన్నత పాఠశాలకు జ్యోతిష్మతి విద్యాసంస్థల అధినేత భార్య విజయసాగర్ రావు ఆర్వో వాటర్‌ప్లాంట్ బహూకరించారు. మంగళవారం సర్పంచ్ బోయినిపల్లి నర్సింగరావు ప్రారంభించారు. పాఠశాలకు వాటర్‌ప్లాంట్ అందించిన దాతకు సర్పంచ్ నర్సింగరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ